1993
నుండి
వెలువడుతున్నది

ఏలమి : కొంగాపి
(నందన : వైశాఖము)

మే 2012

# తెలుగుజాతి పత్రిక
# నడుస్తున్న చరిత్ర

● నుడి ● నాడు ● నెనరు

15 రూ.

సత్యానికి మరణంలేదు
సత్యమూర్తికీ మరణంలేదు
ఆయన వెలిగించిన ఆత్మగౌరవ జ్వాల
తెలుగు జాతికి దిక్సూచి



## తెలుగు 'పెరియార్' అయ్యుండాల్సిన సత్యమూర్తి

## చదువరులతో ఒకమాట....



**ఎస్.పి.వై.రెడ్డి, బి.ఇ.,**
**భారత పార్లమెంటు సభ్యులు**
**నంది సంస్థల అధినేత, నంద్యాల.**
**నడుస్తున్న చరిత్ర పోషకులు**

సమాజంలోని ముఖ్యమైన రంగాలన్నిటికీ పరస్పర సంబంధం ఎంతో కొంత ఉంటుంది. వ్యక్తిసంస్కృతీ సమాజసంస్కృతీ కూడా పరస్పరం సంబంధితమై ఉంటాయి. అయితే మాత్రం మొత్తంగా సమాజాన్ని ప్రభావితం చేసేది, పాలకుల విధానాలే. నేటి ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వాల, పాలకవర్గాల విధానాలు మొత్తం సమాజాన్నీ వ్యవస్థల్నీ ప్రభావితం చేస్తాయి. మద్యపానం, పొగత్రాగడం, గుట్కా, సినిమాలు, టీవీ వంటి తీవ్ర ప్రభావం చూపే రంగాల పట్ల మన ప్రభుత్వ విధానాలు సమాజాన్ని సర్వనాశనం చేసేవిగా ఉన్నాయి. వాటిపై వచ్చే ఆదాయాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా పెట్టుకొని, వాటిని నియంత్రించడం తమ పని కాదన్నట్లు వదిలివేసే ధోరణితో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. దీన్ని ఎంతమాత్రం సహించకూడదు. రాజకీయపార్టీలు తమకు ప్రజల పట్ల ఉన్న బాధ్యతను గుర్తించి, ఇకనైనా ప్రభుత్వాలను ఇలాంటి ముఖ్య అంశాలపై కట్టడి చెయ్యాలి. వ్యక్తులను, కుటుంబాలను నాశనం చేస్తూ, హింసను, విధ్వంసాన్ని విచ్చలవిడిగా ప్రోత్సహిస్తున్న ఈ రంగాలను కట్టడి చెయ్యలేని ప్రభుత్వాలు - అవి ఏ పార్టీ నడిపేవైనా సరే -ప్రజలకు మేలు చేకూర్చలేవు. ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినా అవి సమాజ వ్యతిరేక ప్రభుత్వాలుగానే మిగిలిపోతాయి.

**ఈ పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.**



తెలుగునేలపై జరిగిన సామాజిక, రాజకీయ, సాంస్కృతిక ఉద్యమాల్లో పెనవేసుకున్న ఉద్యమ నెలబాలుడు కె.జి.సత్యమూర్తి. ఒక ప్రత్యామ్నాయ సాంస్కృతిక శక్తిగా ఎదిగే క్రమంలో ఆయన ప్రతిమలుపు దగ్గర నిలబడి మాట్లాడాడు. సత్యమూర్తి ఒక వ్యక్తి కాదు, వ్యవస్థ. ఒక వేదనకు అభివ్యక్తి. భావావేశం వున్న మానవుడు. .....15

## లోపలి పుటలలో....


| | | |
|---|---|---|
| **మే 6 - బుద్ధజయంతి** : బోధివృక్షానికి పొంచివున్న ముప్పు | **ఈమని శివనాగిరెడ్డి** | 6 |
| **సంపాదక హృదయం** : తెలుగుపెరియార్ అయ్యుండాల్సిన సత్యమూర్తి | | 7 |
| **చూపు** : ఏది ప్రాచీనత? ఎక్కడ ఆనవాళ్లు? | **జయధీర్ తిరుమలరావు** | 9 |
| **తెలుగు సిరి** : కందుకూరి వీరేశలింగం | **ఆర్వీయస్ సుందరం** | 12 |
| **నుడికడలి** : తెలుగునుడి చేవను వెలికి తీయాలి | **స. వెం. రమేశ్** | 13 |
| **నివాళి** : సాంస్కృతిక విప్లవయోధుడు సత్యమూర్తి | **కత్తి పద్మారావు** | 15 |
| **న్యాయపీఠం** : అప్పుచేసి పప్పుకూడు తిని... | **ఎ. రామలింగేశ్వరరావు** | 17 |
| **మన రాష్ట్రం** : చిన్న జిల్లాలుగా ఆంధ్రప్రదేశ్‌ను.... | **పూదోట శౌరీలు** | 19 |
| **నల్లమల చెంచు బతుకు కతలు-14** : ఉసుళ్ల వేట | **దాసరి చినముగన్న** | 21 |
| **గురజాడ 150వ జయంతి** : మార్గదర్శి శ్రీ గురజాడ... | **శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి** | 23 |
| **సహజసంపద విధ్వంసం** : గ్రానైట్ మాఫియా నుండి... | **సంకేపల్లి నాగేంద్రశర్మ** | 26 |
| **గురజాడ 150వ జయంతి** : గురజాడ వ్యావహారిక భాష | **తెలికచెర్ల వెంకటరత్నం** | 29 |
| **చర్చ** : తెలుగులిపిలో మార్పులు | **బాలసుబ్రహ్మణ్యం పిళ్ళై** | 34 |
| **స్పందన** : నిగ్గు తేలాలి | **కలువకుంట నారాయణ** | 37 |
| **తెలుగునాడు చరిత్రకారులు** : సరోజినీ రేగాణి | **జి. వెంకటేశ్వరరావు** | 40 |
| **వేలూరు(తమిళనాడు) తెలుగు కత** : దారికి వచ్చిన చిన్నోడు | **ఓట్ర పురుసోత్తం** | 41 |
| **పత్రం** : భద్రాచలం మన్నెం కథలలో గిరిజనుల జీవన చిత్రణ | **కె. భానునాయక్** | 43 |
| **తెలుగు భాషాసంస్కృతుల లోతుల్లోకి వెతకాలి** | **కందకుర్తి ఆనంద్** | 45 |
| **వ్యాఖ్యానం** : పాలకుల పట్టనితనంవల్ల దేశరక్షణకే ముప్పు | **చలసాని నరేంద్ర** | 47 |
| **ఇప్పుడు తెలుగులో కంప్యూటర్‌ను వాడడం ఎంతో సులువు** | **పి.టి.ఎస్.కె. రాజన్** | 48 |
| **నోలిలు(గ్రంథాలయం)** | | 49 |
| **లోచూపు** : గుండెలు బాదుకోక ఏంచేస్తారు?! | **'తెలుగు లెంక'** | 50 |


కవితలు : **ఈదూరు సుధాకర్, పాయసం సుబ్రహ్మణ్యమహర్షి, అమ్మిన శ్రీనివాసరాజు, శ్రీనాగాస్త్, బి. జ్యోతి స్వరూపరాణి**

ఫొటోలు : **తమ్మా శ్రీనివాసరెడ్డి, సంకేపల్లి నాగేంద్రశర్మ**

పకపకలు: **సరసి, శేఖర్**  బొమ్మలు : **చిదంబరం, పుట్టా పెంచల్దాస్**

కైసేత : **లావేటి త్రివేణి, షాకీరా**

సంపాదకుడు : **డా॥ సామల రమేష్‌బాబు**


**నడుస్తున్న చరిత్ర, జి-2, శ్రీవాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి, మాచవరం, విజయవాడ-520004.** *e-mails:* ncharithra@rediffmail.com ncharithra@gmail.com

దూరవాణి: (కార్యాలయం) *0866 - 2439466*  సంపాదకుడు : *98480 16136*


రచయితలకు విజ్ఞప్తి : మీ రచనలతోపాటు, హామీ పత్రాన్ని తప్పక జతపరచాలి. ఆ రచన ఏ ఇతర పత్రిక పరిశీలనలోనూ లేదనీ కేవలం నడుస్తున్నచరిత్రలో ప్రచురణకు మాత్రమే పంపుతున్నామని హామీ పత్రంలో వ్రాయాలి. మీ పేరు, పూర్తి చిరునామా, ఫోను నెంబరు తెలియపరచాలి.

సంపాదక స్వామ్యం

# తెలుగు 'పెరియార్' అయ్యుండాల్సిన సత్యమూర్తి

ఆర్థిక విముక్తితో హెచ్చుతగ్గులులేని సోషలిస్టు సమాజం ఏర్పడుతుందనీ అందుకు మార్క్సిజమే సరియైన దారి అనీ నమ్మినవారు మనదేశంలో కమ్యూనిస్టు రాజకీయ పంథాలో నడిచారు. ఎత్తుగడల్లో, ఉద్యమరీతుల్లో వచ్చిన అభిప్రాయభేదాలవల్ల వారు వేర్వేరు బాటల్లో నడిచినా అందరి లక్ష్యమూ సోషలిస్టు సమాజ స్థాపనే. అయితే, భారతదేశంలో వ్రేళ్లూనికొని ఉన్న కులవ్యవస్థ కమ్యూనిస్టు పార్టీలనూ, ఉద్యమాలనూ ప్రభావితం చేసింది.

బడుగుల సమస్యలన్నిటికీ అంతిమ పరిష్కారం కూడా మార్క్సిస్టు లక్ష్యసాధనలోనే ఉందని, సోషలిస్టు సమాజ స్థాపనతో తమ ఆర్థిక సమస్యలతోపాటు సామాజిక వెనుకబాటుతనం కూడా మటుమాయం అవుతుందని, కమ్యూనిస్టు నాయకులైన సత్యమూర్తి లాంటి వారు భావించారు. అయితే కొన్ని సందర్భాలలో కలిగిన చేదు అనుభవాలతో లోలోపల సంఘర్షణకు గురై, కళ్లముందు కన్పించే వాస్తవాలకు తల్లొగ్గి విప్లవాగ్ని జ్వాలల్లోంచి ఎగసిన ఒక జ్వాలగా, ఒక సామూహిక అస్తిత్వానికి ప్రతినిధిగా ఆయన తలెత్తాడు. స్వాభిమానం నుండి ఎగసిన కవితా ఖడ్గంగా శివసాగరుడిగా గొంతు విప్పాడు.

తెలుగు నుడిపై ఆయనకున్నంత పట్టు చాలా తక్కువ మందిలో చూస్తాం. ఆరేళ్ల క్రిందట మూడుసార్లుగా ఆయనతో వివరంగా మాట్లాడిన సందర్భాల్లో తన అనుభవాలను, అభిప్రాయాలను ఆయన నాతో చెప్పారు. దళిత సమాజపు వర్తమాన సంఘర్షణను ఆయన విశ్లేషించిన తీరు, దానికి పరిష్కారాలుగా ఆయన సూచించిన మార్గాలు అచ్చెరువు గొల్పుతాయి.

మార్క్సిస్టు సిద్ధాంతం పట్ల ఆయనకున్న నమ్మకం అప్పటికి ఏమీ సడలల్లేదు. కాని, దళిత జనులకేగాక, మొత్తం బడుగు వర్గాలందరికీ సామాజిక గౌరవమూ, సాంస్కృతిక మర్యాదా లభించే పరిస్థితులుంటేనే రాజకీయంగా అవకాశాలను అందిపుచ్చుకోగలుగుతామని ఆయన గట్టి నిర్ణయానికే వచ్చాడు. అప్పటికప్పుడు గానీ, సమీప కాలంలోగాని మార్క్సిస్టు విప్లవ మార్గంలో బడుగులు పయనించడం సాధ్యం కాదనీ, కులాధిపత్య వర్గాల పిడికిలి నుండి ఉద్యమ సంస్థలను విడిపించడం అయ్యేపని కాదనీ ఆయన అభిప్రాయ పడ్డారు.

అంబేడ్కర్ మార్గం సరైనదేగాని, ఆ బాటలో నడిపించగల నేతలు లేకపోవడమే బాధ కలిగిస్తున్నదని సత్యమూర్తి అన్నారు. ఇప్పుడు శారీరకంగా శక్తి నశించినందున తాను కొత్తగా ఉద్యమ నిర్మాణం చెయ్యగలననుకోవడం లేదని, కొత్తతరం ముందుకు వస్తుందని మాత్రం నమ్మకముందని ఆయన అన్నారు.

భాష విషయంలో తన అభిప్రాయాల్ని చెప్తూ బడుగువర్గాలు తమ భాషనూ, సంస్కృతినీ దూరం చేసుకోకుండానే ఆంగ్లాన్ని కూడా బాగా నేర్చుకోవాలన్నారు. ఆంగ్లాన్ని నేర్చుకోబట్టే ఉన్నతవర్గాల నుంచి నాయకులు తయారయ్యారనీ, అంబేడ్కర్ ఆంగ్లం నేర్చుకొని, ఉన్నత చదువులు చదివివుండకపోతే, జాతీయస్థాయి నాయకుడుగా ఎదగగలిగేవాడు కాదనీ అన్నారు. అయితే, వేల ఏండ్లుగా తమ వారసత్వమైన భాషాసంస్కృతుల పునాదుల మీద నిలబడే, వాటి అండతోనే ఈ దేశపు బడుగువర్గాలు తెల్గిగ్గా ఆధునిక విద్యా సంపదను అందుకోగలుగుతాయన్నారు. బడుగుల భాషలో ప్రాచీన విజ్ఞానాన్నీ, ఆధునిక విజ్ఞానాన్నీ అందకుండా చేయడం కోసమే అసలైన తెలుగు నుడిని త్రొక్కివేశారన్నారు. ఒకనాడు సంస్కృతం, ఇప్పుడు ఆంగ్లం ఆధిపత్యంతో తమదైన విజ్ఞానాన్ని కోల్పోవడంతోపాటు, ఆధునిక విజ్ఞాన ప్రగతినీ అందుకోలేకపోతున్నారని అన్నారు. అందువల్ల - ప్రజల తెలుగులోనే అత్యంత ఆధునిక విజ్ఞానమంతా వారికి అందుబాటులోకి రావాలన్నారు. చైనాలో జరుగుతున్నదిదే అనీ, చైనాలో ఉత్పత్తులు అన్నిరంగాల్లో పెరగడానికి ప్రజల భాషలో అత్యాధునిక విజ్ఞానాన్నంతా వారికందించడమే కారణం అని సత్యమూర్తిగారన్నారు. (ఇదే మాటను ఈ ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా తెలుగు భాషోద్యమ సమాఖ్య నిరసన దీక్షాశిబిరంలో మాట్లాడుతూ మార్క్సిస్టు పార్టీనేత బి.వి. రాఘవులు కూడా అన్నారు).

తెలుగు భాషోద్యమం పట్ల సత్యమూర్తి గారి విశ్లేషణ, ఉద్యమం ఎలా ముందుకు సాగాలో ఆయన చెప్పిన

సంపాదకీయం

తీరు మరపురానిది. ఇలాంటి అవగాహన ఇప్పుడు దళితనాయకులుగా పోరాటాలు చేస్తున్నవారిలో ఎంతవరకు ఉన్నదో ఎవరికివారు ఆలోచించుకోవలసిందే.

తెలుగు భాషోద్యమం బడుగులకు వ్యతిరేకమైనదనే ఆరోపణను ఆయన త్రోసిపుచ్చారు. తెలుగు బడుగుల భాష. వారి భాష వారికెలా వ్యతిరేకమవుతుంది? వారి సొత్తు అది.. అని అన్నారాయన. 'సంస్కృతాన్ని విపరీతంగా తెచ్చి తెలుగును తొక్కివేశారు. అసలు చదువునే మాకు అందకుండా చేశారు. మా భాషలో ఏదీ నేర్చుకోలేని స్థితిని తెచ్చిపెట్టి, ఇప్పుడు ఇంగ్లీషును కూడా అందకుండా చేస్తున్నారు అన్నదే మావాళ్ల బాధ' -అని సత్యమూర్తిగారు స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వ బడులలో తప్ప ప్రయివేటు బడులలో చేరగల స్తోమత బడుగులకెక్కడిది? అందువల్లే ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీషు మీడియం కావాలని వారంటున్నారు. దీన్ని ఎలా తప్పుపట్టగలం? అని ఆయన ప్రశ్నించారు.'మా భాషలో మాకు ఆధునిక విజ్ఞానాన్నంతా అందివ్వండి, ఉద్యోగాలివ్వండి, బ్రతుకుదెరువుకు మార్గాలు చూపండి. ఇదే సరైనదారి. అలా ఇవ్వలేనప్పుడు ఉన్నతవర్గాలతోపాటు మేమూ ఇంగ్లీషు బడులలో చదువుకునే మార్గాలు కల్పించండి. వారు చదివే చదువే మాకూ కావాలి. అందుకు మా వాళ్లకు రిజర్వేషన్లు కావాలి.' ఇదీ సత్యమూర్తి గారి వాదం.

"ఇంగ్లీషు మీడియంలో చదువులు మాకూ కావాలని కోరుతున్నామంటే అర్థం మా తల్లిభాష తెలుగును వద్దంటున్నామని కాదు. మమ్మల్ని అణగదొక్కేందుకు ఆయుధంగా మరో భాషను ఉపయోగించుకోవద్దని అంటున్నాము. మాదగ్గర ఉన్న బలమైన ఆయుధం మా తల్లిభాష తెలుగు. దాని శక్తి మాకు తెలుసు. మా భాషలోనే మాకు సైన్సూ, లెక్కలూ, అన్నీ కావాలి. అది సాధ్యంకాక పోవడానికి కారణం ప్రభుత్వం అగ్రకులాధిపత్యంలో ఉండడమే. అందువల్ల మా భాషను అణగద్రొక్కుతున్నారు. ఐనా, అది మా సాంస్కృతిక చైతన్యవాహినిగా మాలో ఎప్పుడూ బలంగానే ఉంటుంది. మా ప్రభుత్వం వచ్చినపుడు అది అన్నిరంగాల్లోనూ విజృంభిస్తుంది. అప్పటిదాకా మా బిడ్డలను అణగారిపొమ్మని చెప్పలేంగదా. కనుకనే ఉన్నతవర్గాల పిల్లలతో సమంగా మాకు చదువుల్లోనూ అన్ని అవకాశాలూ కావాలంటున్నాం." - ఇదీ వారి సిద్ధాంత సారాంశం.

సత్యమూర్తి గారు వాస్తవవాది. అందువల్లే ఆయన కవితలు చిరకాలం నిలిచిపోయేంతగా గుర్తింపుకొచ్చాయి. తెలుగులో వచ్చిన ప్రజా కవిత్వాన్ని విలువకడితే శివసాగర్ కవిత మొదటివరుసలో నిలబడుతుంది. ఇతర కవుల కవితలు కూడా కొన్ని ఇదే వరుసలోకి వచ్చినా, వాటిలో పోరాట నేపథ్యంలోంచీ, బడుగు జీవితాల నేపథ్యంలోంచీ వచ్చినవి ఒక చేతివ్రేళ్లమీద ఎంచదగినంత మందివే.

ఆయనతో మాట్లాడినప్పుడు నాకనిపించింది - ఈయన తెలుగువారికి 'పెరియార్' అయితే ఎంత బాగుణ్ణు అని. పెరియార్ రామస్వామి నాయకర్ తమిళనాడులో నిర్మించిన ద్రవిడ ఉద్యమం బడుగువర్గాల సామాజిక రాజకీయ చైతన్యానికి, తమిళ భాషా సంస్కృతులు బలోపేతం కావడానికి దారితీసింది. అందుకు కారణం ఆ ఉద్యమ స్వభావంలో ఉంది. అక్కడి బడుగువర్గాలు ఎక్కువగా పాల్గొన్నందువల్లనే తమిళనాట సామాజిక రాజకీయోద్యమాల్లో స్థానిక భాషా సంస్కృతులు కీలకాంశాలు అయినాయి. అంతటి మార్పును తెలుగునాట తేగల నేతల అక్కర మనకు ఉంది.

సత్యమూర్తి గారు **84** ఏళ్లు జీవించాడు. ఒక రాజకీయ యోధునిగా, విప్లవకవిగా ఆయన ఎక్కువకాలం శ్రమించాడు. సామాజిక సంస్కర్తగా, జాతి పునర్నిర్మాణ దీక్షతో ఆయన కొన్నేళ్లయినా శ్రమించివుంటే, దాని ఫలితం బడుగువర్గాల మీద బలంగా ఉండేది. వారి సాంస్కృతిక రాజకీయ పునరుజ్జీవనానికి రాచబాటపడేది కూడా. ఆయన ఆ మార్గాన్ని ఎంచుకొనే సమయానికే ఆయన శరీరం పట్టుతప్పింది. అదను కుదరలేదు. ఆ జీవితం తాను నమ్మిన ఆశయాల సాధనకై చేసిన కృషిలోనే ముగిసింది. ఆయన స్ఫూర్తితో బడుగువర్గాల నేతలు అస్తిత్వ ఉద్యమాలకు భాషాసాంస్కృతిక బలాన్ని కలిగించినపుడే శక్తివంతమైన సామాజిక రాజకీయ పోరాటాల్ని తీర్చిదిద్దగలుగుతారు.

**28-4-2012**

సామల రమేష్‌బాబు

**ఏ రాష్ట్రంలో ఉన్నా ఏ దేశంలో ఉన్నా తెలుగువారంతా ఒక్కటే**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=772**

* * *

**Read old issues of Nadustunna Charitra @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=60**